ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.10.2023 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

**1.ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ మధ్యాహ్నం మహబూబ్ నగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లోనూ, బీజేపీ నిర్వహించే పాలమూరు ప్రజా గర్జన సభలోనూ పాల్గొంటారు.**

**2. ప్రధానమంత్రి పిలుపుమేరకు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు శ్రమదానంతో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొంటున్నారు.**

**3. రాజ్ భవన్ లో గవర్నర్ తమిళి సై సౌందర రాజన్, హైదరాబాద్ నల్లకుంటలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వచ్ఛతా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.**

**4.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసే పీఆర్సీలో అంగన్ వాడీలను కూడా చేర్చనున్నట్లు ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు చెప్పారు.**

పీఎం మహబూబ్ నగర్-

వాయిస్ కాస్ట్ ఇంట్రో

-ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరికొద్దిసేపట్లో మహబూబ్ నగర్ పర్యటన ప్రారంభిస్తారు. 13 వేల కోట్ల రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం , శంకుస్థాపనలు చేయడంతో పాటు భారతీయ జనతా పార్టీ నిర్వహించే పాలమూరు ప్రజా గర్జన సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. ఆకాశవాణి ప్రతినిధి ఎం.ఎస్ లక్ష్మి అందిస్తున్న మరిన్ని వివరాలు...

కేటీఆర్

-ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహబూబ్ నగర్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రమంత్రి తారక రామారావు భారతీయ జనతా పార్టీని విమర్శిస్తూ..ట్వీట్ చేశారు. 2014లో పాలమూరు ప్రాజెక్టు ఆలస్యం విషయంలో నరేంద్రమోదీ యూపీఏ ప్రభుత్వాన్ని విమర్శించారని అయితే..బీజేపీ అధికారంలో ఉన్న గత పదేళ్లలో కూడా ఇదే వైఖరి కొనసాగించారని కేటీఆర్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి ఒక్క సీటు కూడా ఇవ్వరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

-డెస్క్

శ్రమదానం- కిషన్ రెడ్డి -1

రేపు మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు ప్రధాన మంత్రి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు శ్రమదానం తో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్ రాజ్ భవన్ లో శ్రమదానం కార్యక్రమాన్ని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శ్రమదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిశుభ్రమైన, పచ్చని భారతదేశం కోసం సమిష్టి బాధ్యత తీసుకోవాలని గవర్నర్ ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ కీలకమైన మిషన్ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ అచంచలమైన నిబద్ధతను గవర్నర్ ప్రశంసించారు .పర్యావరణ పరిరక్షణ పట్ల రాజ్ భవన్ అంకితభావాన్ని గవర్నర్ పునరుద్ఘాటించారు.

హైదరాబాద్ లో నల్లకుంట శంకర్మఠ్ సమీపం నుంచి ఫీవర్ హాస్పిటల్ వరకు జరిగిన.. శ్రమదానం లో చేసిన కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ గ జన్మదినం సెప్టెంబర్ 17 నుంచి.. రేపు మహాత్మాగాంధీ జయంతి వరకు సేవాపక్షం పేరుతో దేశవ్యాప్తంగా.. బీజేపీ పార్టీ తరపున, కేంద్ర ప్రభుత్వం తరపున, స్వచ్ఛంద

సేవాసంస్థల తరపున సేవాకార్యక్రమాలు జరుగుతున్నట్టు చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా స్వచ్ఛతకు ప్రాధాన్యతనిచ్చిన గాంధీజీ, స్వతంత్ర భారత్ కంటే ముందే.. స్వచ్ఛభారత్ సాధించాలని పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కిషన్ రెడ్డి పిలుపు ఇచ్చారు. పిలుపు నిచ్చారు.

--(DD)

స్వచ్ఛత- సి జి ఒ

--సికింద్రాబాద్ కవాడిగూడ లోని సీజీఓ కాంప్లెక్స్ ఆవరణలో 'స్వచ్ఛతా హీ సేవ- గార్బేజ్ ఫ్రీ ఇండియా' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పీఐబీ ప్రిన్సిపల్ డీజీ మనీష్.వి.దేశాయ్ ముఖ్య అతిథిగా హాజరై స్వచ్ఛభారత్ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తి, నిబద్ధతను పాటించాలని ప్రజలకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. వివిధ శాఖల ఐ అండ్ బీ అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.జి.వెంకట సుబ్బయ్య, డైరెక్టర్ జి.వెంకట సుబ్బయ్య, , పీఐబీ ఏడీజీ, శ్రీమతి శృతి పాటిల్, డైరెక్టర్ జి.వెంకట సుబ్బయ్య, జాయింట్ డైరెక్టర్ బాలకృష్ణ తదితరులు శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

--(DD)

యాడ్ స్వచ్ఛత

-కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నరగ మేయర్ యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , వాకర్స్, స్థానికులు, శ్రమధానంలో పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ మహేందర్ ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు.

--పీటీసీ, కరీంనగర్

-యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ కు చెందిన ప్రొఫెసర్లు, డాక్టర్లు, సిబ్బంది , పర్యాటక గ్రామం పోచంపల్లి రహదారి వెంబడి శ్రమదానంతో చెత్త, చెదారం తొలగించారు. ప్రతివారం రెండు గంటల పాటు ఏడాది పొడవున స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు ప్రతిజ చేశారు.

--స్ట్రింగర్ ,యాదాద్రి

భూపాలపల్లి వాయిస్ కాస్ట్

-కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పశు ధన్ జాగృతి అభియాన్ కార్యక్రమం కింద పశువులలో పునర్ ఉత్పత్తి ఫలదీకరణపై కృషి విజాన కేంద్రం ఆధ్వర్యంలో భూపాలపల్లిలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. కృషి విజాన కేంద్రం ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ రాజన్న ఆకాశవాణితో మాట్లాడుతూ....

బైట్

--స్ట్రింగర్

హరీష్ రావు

-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలో ప్రకటించే వేతన సవరణ సంఘంలో అంగన్ వాడీలను కూడా చేర్చాలని ముఖ్యమంత్రిచంద్రశేఖర్ రావు నిర్ణయించినట్టు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు చెప్పారు. ప్రస్తుతం సమ్మెలో ఉన్న అంగన్ వాడీల మెజార్టీ సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని ఆయన చెప్పారు. మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను కూడా ప్రభుత్వం విడుదల చేసిందని మిగతా డిమాండ్లపై నివేదిక ఇవ్వాల్సిందిగా.. మహిళా శిశు సంక్షేమ కార్యదర్శిని ఆదేశించామని హరీష్ రావు తెలిపారు.

-డెస్క్

కేటీఆర్ మంచిర్యాల

---పురపాలక శాఖ మంత్రి తారక రామారావు మంచిర్యాల జిల్లాలో పర్యటిస్తున్నారు. చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి క్యాథనపల్లి మున్సిపాల్టీలలో 312 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం మందమర్రిలో జరిగిన రోడ్ షోలో పాల్గొన్నారు.

--పీటీసీ, మంచిర్యాల

సూర్యాపేట మంత్రులు

-విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సూర్యాపేట జిల్లా కేంద్రంలో పర్యటించారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సూర్యాపేటలోని దురాజ్ పల్లి వద్ద బ్రాహ్మణ స్థలంలో  భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. సూర్యాపేటలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి దేవాలయ శాఖ తరఫున ఐదు కోట్ల రూపాయలతో పాటు తాను స్వయంగా 40 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు ఇంద్రకరణ్ రెడ్డి ప్రకటించారు.

--స్ట్రింగర్, సూర్యాపేట

కేటీఆర్ పుస్తకం

-తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ జూలూరు గౌరీ శంకర్ సంపాదకత్వంలో వెలువడిన తెలంగాణ మోడల్ పుస్తకాన్ని మంత్రి తారక రామారావు ఈ రోజు ఆవిష్కరించారు. ఈ పుస్తకం ప్రభుత్వం సాధించిన నేటి విజయాలకే కాకుండా రేపటి విజయాలకు కూడా దీక్సూచి అని కేటీఆర్ ఈ సందర్భంగా అన్నారు. కాగా..తెలంగాణ అమరవీరుల త్యాగాలను కొనియాడుతూ నిర్మించిన అమర జ్యోతి డాక్యూమెంటరీని కూడా మంత్రి తారక రామారావు ఈ రోజు ఆవిష్కరించారు. పది

నిమిషాల నిడివి గల ఈ డాక్యూమెంటరీలో 1969 నుంచి రాష్ట్ర అవతరణ వరకు సాగిన పరిణామాలను చిత్రీంచారు.

--ఎస్.డి.పి

ఎమ్మెల్సీ

-శాసనమండలి సభ్యుడు కసిరెడ్డి నారాయణమవేల రెడ్డి బీఆర్ ఎస్ ప్రాథమిక సభ్యత్వానికీ రాజీనామా చేశారు. తన రాజీనామాను ఆయన ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు పంపించారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 హామిలపై నమ్మకంతో తాను కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో ఆయన సమావేశం అయ్యారు.

డెస్క్

దళితబంధు

-రాష్ట్రంలో రెండో విడత దళితబంధు పథకం కింద వచ్చిన అర్జీలను పరిశీలన మొదలైంది. అందులో ప్రతి నియోజకవర్గానికి 1100 మంది చొప్పున లబ్ధిదారులను ఎమ్మెల్యేలతో కలిసి ఎంపిక చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతానికి రాష్ట్రంలోని 72 నియోజకవర్గాలలో 50 వేల దరఖాస్తులు పరిశీలన జరుగుతోందని అధికారులు చెప్పారు.

-- (DESK)

డబుల్ బెడ్ రూమ్

-జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ మూడో విడత కార్యక్రమాన్ని రేపు, తిరిగి ఐదవ తేదీన చేపడతామని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఎంతో విలువైన స్థలాల్లో ప్రభుత్వం తొమ్మిది వేల 600 కోట్ల రూపాయల వ్యయంతో లక్ష డబుల్

బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, మంత్రి తెలిపారు. మొదటి విడతలో 11,700 మందికి, రెండో విడతలో 13,200 మందికి ఇళ్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. మూడో విడతలో 36,884 మందిని ఎంపిక చేశామని చెప్పారు.

--(DESK)

రేషన్ కమీషన్

-రాష్ట్రంలో రేషన్ డీలర్ల కమీషన్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో టన్నుకు 700 రూపాయలు గా గా ఉన్న కమీషన్‌ను ఇప్పుడు 1,400 రూపాయలకు పెంచారు. కమీషన్ పెంపు నిర్ణయంతో ప్రభుత్వంపై ఏటా 245 కోట్ల రూపాయల అదనపు భారం పడుతుంది.

--(PN)